తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
23 మార్చి 2026
పేజీలు : 8

## గత ప్రభుత్వం కలికోట సూరమ్మ ప్రాజెక్టు
# పనులను గాలికి వదిలేసింది

**నేడు ముమ్మరంగా కొనసాగుతున్న ప్రాజెక్ట్ పనులు : రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వార్తా మెయిన్ పేజీలో..



## ప్రభుత్వ విప్‌కు ఘన సన్మానం

**సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :**
ఇటీవల ప్రభుత్వ విప్ గా నియామకం అయిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంటవి జయ రమణారావును ఆదివారం గొల్లపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బో కే అందజేసి అభినందనలు శు భాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.

## స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ కు సన్మానం




**సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :**
స్వర్ణకారుల సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ను ఆదివారం వారి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో కందుకూరి ప్రకాష్, సత్తయ్య, ఈశ్వర చారి, ప్రభాకర్, కాసర్ల రాజమౌళి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బిరుదు రాధాకృష్ణ పరామర్శ



**సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :**
లారీఓనర్ మోత్కు అంజయ్య తల్లి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని, కరీంనగర్ వజ్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతూఉండగా మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**ముస్లిం మైనార్టీ నిరుపేద ఆడపిల్ల వివాహానికి అండగా కందునూరి కుమార్**

**సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :**
అతి పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ముస్లిం మైనార్టీ నాయకుల సలహా సూచనల మేరకు పవిత్ర రంజాన్ పర్వదినం రోజున ఏదో ఒక సేవా కార్యక్రమానికి రూపకల్పన చేయాలన్న కౌన్సిలర్ ఆలోచనకు తగినట్లుగా, కుల మతాలకతీతంగా నిరుపేద ముస్లిం మైనార్టీ ఆడబిడ్డ వివాహానికి, తనకు తోచిన విధంగా 2,000, వేల రూపాయలను ముస్లిం మైనార్టీ నాయకుల సమక్షంలో మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ అందజేసి తన అబిమానాన్ని చాటుకున్నాడు. ప్రజాస్వామ్య దేశంలో అందరం సమానమేనన్న భావాన్ని ప్రజల్లో పెంపొందించాలని,ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ ఉన్న భేదాభిప్రాయాలు లేకుండా,నీది ఆ మతం నాది ఈ మతం అంటూ మనకు మనమే రెచ్చగొట్టుకునే సంస్కృతి పోవాలన్నారు.శాంతి సౌభ్రాతృత్వం సోదర భావం అనే నినాదంతో అందరం ముందుకెళ్లాలన్నారు.సమాజంలో పార్టీలు కులాలు మతాలు ఎన్నికల వరకే, ఎన్నికల తర్వాత అందరం ఒకటేనన్న భావంతో మెలగాలన్నారు.

## నేటి,అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

**బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ పిలుపు**



**సుల్తానాబాద్,మార్చి 22 (జనంసాక్షి) :**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ మార్చి 23 న,అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిచ్చింది. ఈ కాంగ్రెస్ పార్టీ గత మూడు సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన ఈ హామీని నెరవేర్చకపోవడాన్ని భారతీయ జనతా పార్టీ పరిగణలోకి తీసుకొని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఇందులో 420 హామీల లో ఏ ఒక్క హామీని పూర్తిచేయకపోవడం, రైతులకు రుణమాఫీ చేయకపోవడం, ప్రతి మహిళకు 2500 రూపాయలు,గ్యాస్ సబ్సిడీ ఇవ్వకపోవడం,దొంగ హామీలతో ప్రజలను మబ్బే పెట్టి ఓట్లు వేయించుకొని మోసం చేసింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, బడ్జెట్ లో కూడా రైతులకు అన్యాయం, విద్య, వైద్యం కి అన్యాయం,అందుకు నిరసనగా బీజేపీ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. అసెంబ్లీ ముట్టడికి సుల్తానాబాద్ మండలం నుండి బీజేపీ సీనియర్ నాయకులు, మండల కార్యవర్గ సభ్యులు, వివిధ మోర్చాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇంచార్జిలు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఈ కుక్కలు మహా డేంజర్ ప్రభో

- సుల్తానాబాద్ లో పిచ్చి కుక్కల స్వైర విహారం
- మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలని ప్రజల ఆవేదన
- వాటి వైరస్ ప్రజలకు సోకే ప్రమాదం



**సుల్తానాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పట్టణంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దాదాపు ఇలాంటి కుక్కలు మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో 10 కుక్కల వరకు ప్రజల నివాసాల మధ్య సంచారించడమే కాకుండా ప్రజా జన సమూహం ఉన్న దగ్గరికి వచ్చి అక్కడే ఉండడంతో దాని వైరస్ ప్రజలకు సోకి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండకపోతే ఒకవేళ అవి కరిస్తే ప్రాణానికే ప్రమాదం ఉంటుందని పలువురు హెచ్చరిస్తున్నారు.సంబంధిత మున్సిపల్ అధికారులు ఇలాంటి పిచ్చి కుక్కల పట్ల అప్రమత్తం,ఐ వెంటనే వీటిని అటవీ ప్రాంతాలకు తరలించాల్సిందిగా మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించాలని కోరారు.

# మండల కేంద్రంలో మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

## ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్



**గంభీరావుపేట మార్చి 22 (జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.. మహిళలను అన్ని రంగాలలో ముందు ఉంచాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజా పాలనకు నిదర్శనమని తెలిపారు మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని అన్నారు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ మాట్లాడుతూ తన స్వగ్రామం గంబిరావుపేట గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయింపు చేయిస్తానని అన్నారు. గంభీరావుపేట్ మండల కేంద్రంలో మూడు మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. నిధులు విడుదలైన సమాఖ్య భవనాల నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేయడం జరిగిందని చెప్పారు కార్యక్రమంలో సర్పంచ్ మల్లుగారి పద్మా నర్సగౌడ్, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్, సిరిసిల్ల బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకుల తో పాటు జిల్లా మండల సమైక్య అధ్యక్షురాలు కార్యదర్శి చీకోటి సుభద్ర కోశాధికారి క్యాతం శ్రీలత వివోఏ అధ్యక్షురాలు మమత వివో అధ్యక్షురాలు వివోలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా యూకేజీ కాన్వకేషన్ వేడుక



**పెద్దపల్లి,మార్చి 22(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని గాయత్రి విద్యానికేతన్‌లో ఆదివారం యూకేజీ చిన్నారులు పూర్వ ప్రాథమిక విద్యను విజయవంతంగా పూర్తి చేసుకుని ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కాన్వకేషన్ వేడుకను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల జీవితంలో మధురమైన జ్ఞాపకాలుగా నిలిచేలా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పూర్వ ప్రాథమిక విద్య విద్యార్థి జీవితంలో ఎంతో కీలకమని పేర్కొన్నారు. చిన్నారులు ఆడుతూ పాడుతూ నేర్చుకునే ఈ దశలో బలమైన పునాది ఏర్పడుతుందని, యూకేజీ పూర్తి చేసి మొదటి తరగతిలో అడుగు పెడుతున్న ఈ సందర్భాన్ని చిరస్మరణీయంగా మార్చడం మా లక్ష్యమని తెలిపారు. అలాగే పిల్లలు తమ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రేరేపించారు. కార్యక్రమం ఎంతో ఆనంద భరితంగా సాగింది. చిన్నారులు తమ గురువులు, తల్లిదండ్రులు మరియు స్నేహితుల పట్ల కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేస్తూ పాటలు పాడి, నృత్యాలు చేసి అందరినీ ఆకట్టు కున్నారు. వారి అమాయకమైన ఉపన్యాసాలు, ప్రదర్శనలు హాజరైన వారిని మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు, యూకేజీ ఉపాధ్యాయులు, కరస్పాం డెంట్ రజనీ దేవి , ప్రిన్సిపల్ విజయ్ సార్ మరియు గాయత్రి విద్యానికేతన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అందరి సమక్షంలో వేడుక విజయవంతంగా ముగిసింది.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :**
రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పలువురు ముస్లిం మైనార్టీ నాయకుల నివాసాలకు వెళ్లి ఎమ్మెల్యే విజయరమణారావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావుకు మెమెంటో ఇచ్చి సన్మానం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు అందర్నీ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సలీం గోరే ,నవాబ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు చింతల రాజు ఉట్ల వర ప్రదీప్ తొర్రికొండ ప్రభాకర్ గా దాసు మంజుల రవీందర్ గరిగే శోభారాణి శ్రీనివాస్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, సిద్ద తిరుపతి, అమీర్ శెట్టి శ్రావణి రాకేష్, మాజీ జాతీయ కార్యదర్శి,ఉట్ల వర ప్రసాద్, గాజుల హరీష్, కుమార్ కిషోర్, తాహెర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్,తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే విజయ రమణారావు శుభాకాంక్షలు తెలిపిన సహకార సంఘ పర్సన్ ఇన్చార్జి వెంకటేశ్వర్లు బూరుగు సంతోష్

సుల్తానాబాద్,మార్చి 22(జనంసాక్షి) :
ఇటీవల ప్రభుత్వ విప్ గా నియామకం అయిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును ఆదివారం సుల్తానాబాద్ ప్రాథమిక పరపతి సహకార సంఘ పర్సన్ ఇన్చార్జి ఎన్ వెంకటేశ్వర్లు, సంఘ కార్యదర్శి బూర్గు సంతోష్ ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావు రానున్న రోజులలో రాజకీయ రంగంలో మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విజయరమణరావుకు ప్రభుత్వ విప్ గా ఎన్నిక కావడంతో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా హర్షాభిరేఖలు వ్యక్తం అవుతున్నాయి.



# పెంచికల్ పేట లో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

**పెద్దపల్లి,మార్చి 22(జనంసాక్షి) :**
కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డబ్బు చప్పుల్ల మధ్య, బైండ్లో ల్ల నృత్యాలతో అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలందరూ పోచమ్మ ఆలయం చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌడ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు మంతిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ముఖ్య అతిథిగా హాజరై పోచమ్మ బోనం ఎత్తుకున్నారు. అనంతరం రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు బైరి అంజయ్య గౌడ్ మాట్లాడుతూ పెంచికల్పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఈరోజు పోచమ్మ బోనాలు,



నిర్వహించామని, అదేవిధంగా మంగళవారం రేణుక ఎల్లమ్మ బోనాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమానికి మా పిలుపు మేరకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరయ్యారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయానికి సహకరించిన దాతలకు, నాయకులకు, గ్రామ ప్రజలకు, ఈరోజు పోచమ్మ బోనాలు విజయవంతం చేసిన మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నిర్వహించే రేణుక ఎల్లమ్మ బోనాలకు విరాళాలు అందజేసిన ప్రతి ఒక్కరు, మరియు గ్రామ ప్రజలు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె మాధవి- నారాయణ యాదవ్, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, గౌడ సంఘం సభ్యులు ఆకనపల్లి సుధాకర్, పడాల సుధాకర్, కమ్మేటి సాయి, తాళ్లపల్లి నర్సయ్య, మెడగోని సదానందం,రామస్వామి,శ్రీహరి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జూలపల్లి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు

**పెద్దపల్లి,మార్చి 22(జనంసాక్షి) :**
ప్రభుత్వ విప్ గా నియామకమైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ని ఎలిగేడు మండలం శివపల్లి లో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చం అందించి, శాలువాతో సన్మానించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపిన జూలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మ పోచాలు, జూలపల్లి మాజీ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు దారబోయిన నర్సింహా యాదవ్, బాలరాజు పల్లి ఉప సర్పంచ్ కోరుకంటి హరికిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సిరికొండ కొమురయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి, బాలరాజు పల్లి మాజీ ఉప సర్పంచ్ ఆడువాల తిరుపతి, వార్డ్ సభ్యులు ఎదుళ్ల కనుకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య,చుక్కయ్య మల్లయ్య, పొన్నం రమేష్,కొమురయ్య,రమేష్, కాంగ్రెస్ నాయకులు గోస్కుల రాజేంద్ర ప్రసాద్,ఇరుమళ్ళ రాములు, బండారి తిరుపతి, బొంగాని రమేష్, చీగుల్లా బీరయ్య, సందనవేణి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా డాక్టర్ బొల్లి ఐలయ్య

## రెండు దశాబ్దాలకు పైగా కరాటేలో ఐలయ్య సేవలు



**చిగురుమామిడి మార్చి22 (జనంసాక్షి):** తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ నుండి కరీంనగర్ జిల్లా సెక్రెటరీగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని గాంధీభవన్ లో జరిగినటువంటి సెలక్షన్స్ లో తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో మలయాళ రామస్వామి స్టేట్ జనరల్ సెక్రెటరీగా, స్టేట్ కరాటే ట్రెజరర్ మల్లికార్జున్ గౌడ్ ,సీనియర్ కరాటే మాస్టర్ రాపోల్ సుదర్శన్ ల చేతుల మీదుగా గాంధీభవన్లో డాక్టర్ బొల్లి ఐలయ్యకి నియామకం పత్రం అందజేశారు. ఇందుగాను కరీంనగర్ జిల్లా కరాటే మాస్టర్సు అందరూ డాక్టర్ బొల్లి ఐలయ్యకి అభినందలు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు,సిద్దిపేట జిల్లాలో ఎంతోమందికి కరాటే నేర్పించి తన సేవలు అందించానని, సేవలను గుర్తించినందుకు ఐలయ్య ధన్యవాదాలు తెలిపారు.ఐలయ్య నియామకం పట్ల చిగురుమామిడి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆర్మూర్,మార్చి 22(జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం 2026 - 27 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించారు.గత కొన్ని సంవత్సరాల నుండి ఆలయ నిర్మాణంలో నిర్విరామ కృషిచేసిన పెద్ద మనుషులు ఎస్. ప్రణీత్,ఎస్.విశాల్ లను శాలువతో సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్షునిగా ముప్పారం శివకుమార్,కార్యదర్శిగా కత్రాజీ చిన్న గంగాధర్,గ్రామ అభివృద్ధి కమిటీకి శృంగారం మోహన్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు చిన్నారెడ్డి, జర్నలిస్టు తిరుపతి, సాయిరాం,శ్రీనివాస్,తిరు మలేష్,సాగర్,మనీష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23వ తేదీ నుండి సాలూర మండల వార్డు మెంబర్లకు శిక్షణ

### సాలూర ఎంపీడీవో శ్రీనివాస్



**బోధన్, మార్చి 22 ( జనంసాక్షి ) :** ఈనెల 23వ తేదీ నుండి సాలూర మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో గల వార్డ్ మెంబర్లకు శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని సాలూరు ఎంపీడీవో శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు మండలంలోని 12 పంచాయతీలలో గల 112 మంది వార్డ్ మెంబర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వార్డ్ మెంబర్లకు పరిపాలనాపరంగా వారి బాధ్యతలు, పరిపాలన వ్యవహారాలు అభివృద్ధి అంశాలపై శిక్షకులు వారం రోజులపాటు వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశామాలతో ఆదేశాల మేరకు నిర్వహించే వార్డ్ మెంబర్ల శిక్షణకు ప్రతి ఒక్కరూ సకాలంలో హాజరు కావాలని, మధ్యాహ్నం భోజనం సైతం అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు.

## విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు..



**చిగురుమామిడి మార్చి 22(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో బోనాలతో పెద్ద ఎత్తున డప్పు సప్పులతో పోచమ్మకు ఆదివారం బోనాలు సమర్పించారు.ప్రతి తెలుగు నూతన సంవత్సరము పురస్కరించుకొని, గ్రామంలో మంచి వర్షాలు కురవాలని పంటలు మంచిగా పండాలని కోరుతూ పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సదాచారి,అనువోజు చిరంజీవి, పోలోజు సదాచారి,పోలోజు స్వతంత్ర చారి,అనువోజు రాజు, అణువోజు రాములు, పోలోజు రమేష్, పోలోజు వెంకటరమణ,పోలోజు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు..

## రహదారి మరమ్మతు పనులు



**కోనరావుపేట (జనంసాక్షి):** కోనరావుపేట మండంలోని నాగారం గ్రామంలో కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన రహదారి నాణ్యత లోపాల కారణంగా దెబ్బతినడంతో సర్పంచ్ అప్పల నాగభూషణం పాలకవర్గం ఆధ్వర్యంలో రహదారికి మరమ్మతుల పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాయతోజి కీర్తన, బ్రహ్మచారివార్డ్ మెంబర్లు , గంగయ్య, ప్రశాంత్, గ్రామ యువకులు ప్రదీప్, పవన్, వంశీ, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ చెరువు తూమును ధ్వంసం చేసిన గుర్తు తెలియని దొంగలు

**తూము ద్వారా వృధాగా పోయిన చెరువు నీరు..**

**తాత్కాలిక మరమ్మతులు చేసి నీటిని ఆపిన సర్పంచ్ బోయిని రమేష్**



**చిగురుమామిడి మార్చ్22(జనంసాక్షి):** మండలంలోని ముదిమణిక్యం గ్రామంలోని పోచమ్మ చెరువు తుమును శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గేట్ మొత్తం పైకి ఎత్తివేసి ధ్వంసం చేశారని,తూము చాలా ప్రమాదకరంగా ఉందని ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ తెలిపారు.గ్రామంలో ఇలా దొంగతనాలు జరగడం,ధ్వంసం చేయడం లాంటి వ్యవస్థ ఉండటం చాలా బాధాకరం అన్నారు.ఇట్టి విషయంపై ఇరిగేషన్ డీఈ కి,చిగురుమామిడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.మోటర్ దొంగతనాలు విచ్చలవిడిగా గ్రామంలో జరుగుతున్నాయని గ్రామ ప్రజలుజాగ్రత్తగా ఉండాలని,ఇలాంటి దొంగల వ్యవస్థను రూపుమాపేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సర్పంచ్ కోరారు.



## కాంగ్రెస్ గూటికి చేరిన సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సగౌడ్

గంభీరావుపేట మార్చి 22 (జనం సాక్షి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు మల్లు గారి పద్మ నర్సాగౌడ్ నీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన మల్లు గారి పద్మ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ కి బలం చేకూరింది అనంతరం సర్పంచ్ పద్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసమే అధికార పార్టీలోకి వెళ్లడం జరిగిందని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీలో చెరుకైన పాత్ర పోషిస్తానని గ్రామ అభివృద్ధి కోసం తనకు పార్టీ సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హమీద్ నాయకులు అక్కపెల్లి బాలయ్య బంగ్లా రాజుగౌడ్ లక్కం నాంపల్లి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం..



**ముత్తారం మార్చి 22(జనంసాక్షి)** ముత్తారం మండలం హరిపురం గ్రామానికి మంజూరైన జాతీయ ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈజీఎస్) నిధులు రూ.5లక్షలతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను స్థానిక గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి ఆదివారం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌళిక వసతులను మెరుగు పరచుకు నేందుకు తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణం పనులు కోసం రూ.10లక్షలు మంజూరు చేశారన్నారు.ఈ సందర్భంగా మంత్రికి ఆమె గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి వార్డు సభ్యులు బండారి రవీందర్,ఎజ్జ లత తిరుపతి,యార సునీత రాజిరెడ్డి అడ్డూరి మోహన్, రామంచ స్వరూప రాజేష్,చెనవేన సాయి కుమార్,గ్రామస్తులు ఎండి రాజ్ మహ్మద్, శేరు చంద్రమౌళి, బోడ తిరుపతి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**ముత్తారం మార్చి 22(జనంసాక్షి)** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి ఏఎస్సై చంద్రమౌళి అన్నారు.ఆదివారం ముత్తారం మండల కేంద్రంలో ఎస్సై రవికుమార్ ఆదేశాలమేరకు సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని,సైబర్ నేరాల పట్ల అవగాహన ఉంటే తప్ప వాటి నుంచి తప్పించు కోలేరన్నారు.ఉద్యోగాలు ఇప్పిస్తామని, లోన్ ఇప్పిస్తామని ఫోన్ చేసి సంప్రదిస్తే వాటిని నమ్మవద్దని సూచించారు. అపరిచితులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీ,ఎం ఆధార్, పాన్కార్డు ఇతర వివరాలు తెలుపవద్దని అన్నారు. సైబర్ మోసానికి గురైన బాధితులు 1930 టోల్ ఫ్రీ నెంబర్కు సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ సుమంత్ రెడ్డి,సౌజన్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో జర్నలిస్టులకు అన్యాయం



**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమ నిధికి ప్రత్యేక కేటాయింపులు చేయకుండా ప్రభుత్వం అన్యాయం చేసిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి యు డబ్ల్యు జే-హెచ్-143) నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంకరి ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తగరపు శంకర్ విమర్శించారు. జర్నలిస్టుల సంక్షేమ విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ మానవతా దృక్పథంతో వెన్నుదన్నుగా నిలుస్తోందని ఆశపడితే నిరాశే ఎదురైందని అన్నారు. జర్నలిస్టుల పట్ల, జర్నలిస్టుల సంక్షేమం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తుంది అన్నారు. పాత్రికేయులకు సంబంధించి సంక్షేమ నిధిపై బడ్జెట్ లో పొందుపరచకపోవడం సరైనది కాదన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నామని చెబుతూ వచ్చిన తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరించడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో అదనంగా జర్నలిస్టుల కోసం 100 కోట్లు సంక్షేమ నిధిని కేటాయిస్తాని చెప్పి ప్రస్తుతం బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం మోసపూరితమన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న పాత్రికేయుల రంగం పట్ల వివక్షతను పెంచుకోవడం మానుకోవాలన్నారు. అదేవిధంగా చాలాకాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంపై కూడా ప్రభుత్వం ఎలాంటి ప్రస్తావన చేయకపోవడంపై విచారకరమన్నారు. బడ్జెట్లో జర్నలిస్టులకు ఎలాంటి సంక్షేమ నిధి కోసం కేటాయింపులు చేయకుండా కల్లబొల్లి ప్రకటనలు చేస్తూ పాత్రికేయులను తెలంగాణ ప్రభుత్వం మోసం చేస్తుందని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు పలుమార్లు కోరినా హెల్త్ కార్డు సంబంధించిన అంశమే బడ్జెట్ ప్రసంగంలో లేక పోవడం విడ్డూరంగా ఉందని వారు పేర్కొన్నారు.. దీనిని బట్టి చూస్తే జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతను అందించే జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ను ప్రభుత్వం శాశ్వతంగా రద్దు చేసే ఆలోచనలో ఉన్నట్లు అనుమానం కలుగు తుందన్నారు. ఇది తెలంగాణ జర్నలిస్టులకు పూర్తిగా అన్యాయం చేసిన బడ్జెట్ గా భావిస్తున్నట్లు టి యు డబ్ల్యూ జే నాయకులు అంకరి ప్రకాష్ ,తగరపు శంకర్ అభిప్రాయ పడ్డారు. పాత్రికేయుల సంక్షేమ పట్ల ప్రభుత్వ వైఖరి వ్యతిరేకంగా ఉందని స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి మౌనంగా వ్యవహరించడం వెనక ఆంతర్యం ఏంటి అని ప్రశ్నించారు. జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడం కోసం అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ చూస్తూ ఊరుకోదని,రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా పోరుబాట చేస్తామని వారు హెచ్చరించారు.



## మృతుని కుటుంబానికి బాల్య మిత్రుల ఆర్థిక సహాయం

**గన్నేరువరం, మార్చి 22 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామానికి చెందిన యాళ్ల హరేందర్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా 94-95 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన బాల్యమిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం కింద రూ. 19 వేలు అందజేశారు. ఈకార్యక్రమంలో తిప్పారపు నాగరాజు,చిలుముల రవీందర్,తోట శ్రీనివాస్, కలికోట బ్రహ్మం, దామర శ్రీనివాస్, రాయమల్లు, బిక్షపతి,నిర్మల,విమల వెంకటేశం పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**వీణవంక మార్చ్ 22 (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కొత్త గట్టు సదానందం వృత్తిరీత్యా మంగలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు వారి కూతురు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అంతేకాకుండా వికలాంగులకు జైపూర్ ఫుట్, వయోవృద్ధులకు వీల్ చైర్ లను అందిస్తున్నాము నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ఉచిత కంటి వైద్య శిబిరాలు,ఏజెన్సీ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాము తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్,వరంగల్ జిల్లాలలో పది సంవత్సరాల నుండి నిర్విరామంగా పని చేస్తున్నాము మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ జన్మించిన గడ్డపైన సేవ చేయడం పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత,శివాలయం గుడి చైర్మన్ పల్లె బోయిన రాజ్ కుమార్ యాదవ్,అందె కుమార్,జీడి వెంకటస్వామి,మారముల్ల సోను, బూర ప్రభాకర్,తోపాటు తిదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సమర్ధ వంతంగా ప్రజా పాలన

❑ సుతారి లక్ష్మన్ బాబు.. మంధేన వెంకటేష్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ప్రభుత్వ సలహా దారులు హర్కర వేణుగోపాల్, పిసిసి,రాష్ట్ర మంత్రివర్గం, కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమము కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ విభాగం నాయకులు సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ అన్నారు.అభివృద్ధిని సహించ లేని ప్రతి పక్ష పార్టీ నాయకులు ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, వీరి మాటలను ప్రజలు పట్టించుకోవడం లేదని, రాష్ట్రం లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయం ఇచ్చిన హామీలు అమలు చేయడం ద్వారా ప్రజా విశ్వాసాన్ని చూరగొంటుందని అన్నారు.పేద,మధ్యతరగతి ప్రజలకు, అర్వహత ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు, గృహ అవసరాల కోసం విద్యుత్ సరఫరా 200 యూనిట్లు, ఉద్యోగ ఖాళీల భర్తీ కోసం వెంట వెంటనే నోటిఫికేషన్ లు, రాష్ట్ర వ్యాప్తంగా టి ఎస్ ఆర్ టి సిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, పేద మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచితంగా 10 లక్షల రూపాయల వైద్య సేవలు, రైతులకు రుణ మాఫీ, రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పండించిన పంటకు గిట్టు బాటు ధరలు అమలుకు ప్రత్యేక దృష్టి ఇలా ఎన్నికల హామీల అమలు కోసం చిత్త శుద్ధి తో కృషి చేస్తున్నారని తెలిపారు.

**రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా నిధుల విడుదల కు నిర్ణయం:**
రాష్ట్రంలోని 70 లక్షల మంది అన్నదాతల ఖాతాల్లోకి రైతు భరోసా నిధుల జమ,రైతు లు రాజులా బతకాలన్న ముఖ్యమంత్రి రేవంతన్న సంకల్పంతో మూడు విడతల్లో రూ.9000 కోట్లు పెట్టుబడి సాయం. ఇలా ఇచ్చిన హామీలు అమలు చేయడం ద్వారా అన్ని వర్గాల ప్రజల అభిమానం తో కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు బల పడుతుందని పేర్కొన్నారు.అందుకు రాష్ట్రంలో జరిగిన సర్పంచ్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారని, ఈ విషయాలు గుర్తుంచుకుని మాట్లాడాలన్నారు.ప్రతి పక్ష నాయకులకు రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ విభాగం నాయకులు సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ సూచించారు.

# కుంగ్ ఫూలో విద్యార్థులకు బెల్ట్ ప్రధానం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక జిఎం కాలనీ గ్రౌండ్లో హుయాన్ చుంగ్ కుంగ్ ఫూ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ లో కుంగ్ ఫూలో శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. మాస్టర్ ఏం.రాజేశం ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ చేపట్టారు.ఈ బెల్ట్ టెస్ట్ లోమాస్టర్. ఏం. రాజేశం వద్ద కుంగ్ ఫూలో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు కుంగ్ ఫూ ప్రదర్శనలో నేర్చుకున్న నైపుణ్యం తో కుంగ్ ఫూ లో బెల్ట్ లు సాధించారు..10మంది విద్యార్థిని, విద్యార్థులు ఎల్లో బెల్ట్ లు హేమచంద్ర, కె.యుగేందర్, హార్దిక్, అభిరామ్ , వైదు వైష్ణావీ, హర్షవర్ధన్, హేమంతు, ఎసయేస్వి, లాస్య వర్ణిక, సంజీవ్ , బ్రౌన్ బెల్ట్ టెస్ట్ లో నిహారిక, తేజశ్రీ, ఎండీ గౌస్ పాషా, కార్తికేయకు ఈ బెల్ట్ ల ప్రధానిని మాస్టర్ రాజేశం ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఎగ్జామినర్ చేతుల మీద బెల్ట్ లు, సర్టిఫికెట్స్ ప్రధానం చేయడంజరిగినది. ఈ కార్యక్రమంలో జి. నారాయణ చీఫ్ రిఫరీ, కే. రాములు, సీనియర్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ కే.వీరాస్వామి విద్యార్థుల పేరెంట్స్ పాల్గొన్నారు.



# జాబ్ మేళా విజయవంతం- భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువత ఉద్యోగార్థులకు నియామాక పత్రాలు అందజేత




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 22 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్శి రాముల కళ్యాణ మండపంలో జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మేగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాను టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. జాబ్ మేళాకు కామారెడ్డి, బిక్కనూరు, దోమకొండ, మాచారెడ్డి, బీబీపెట్, పాల్వంచ, రామారెడ్డి మండలాలతో పాటు సమీప ప్రాంతాల నుంచి భారీగా యువత ఇంటర్వ్యూకు హాజరయ్యారు. నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో హాజరు కాగా, జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చింది. 50 కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరు కాగా, 3500 మంది నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొన్నారు. ఇందులో టెక్నీకల్, నాన్ టెక్నీకల్, ఐటి, ఫార్మ, మెడికల్, బ్యాంకింగ్, వెల్ఫేర్, రియల్ ఎస్టేట్ తదితర రంగాల నుంచి కంపెనీలకు సంబందించిన వాటికీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలో ఎంపికైనా 325 నిరుద్యోగ యువతకు నియామాక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మామిండ్ల అంజయ్య, డీసీసీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, సబ్బని కృష్ణహరి, నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జూలూరి సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమిది,మహేష్, తాటి ప్రసాద్, రాంశెట్టి హర్షిత, మాజీ కౌన్సిలర్లు శంకర్ రావ్, చాట్ల వంశీ, కాంగ్రెస్ నాయకులు జమిల్, రవీందర్ గౌడ్, రంగా రమేష్ గౌడ్,నర్సొళ్ల మహేష్,బల్ల శ్రీనివాస్, నిరంజన్,మెహర్ బాబా, గంగారాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంప వెంకన్న జన్మదిన వేడుకలు

**గన్నేరువరం, మార్చి 22 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని ఆదివారం వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గంప వెంకన్న సతీమణి మల్లేశ్వరి తో కలిసి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుల్లెల లక్ష్మణ్, న్యాత సుధాకర్, బోయిని అంజయ్య, కొట్టే భూమయ్య, మీసాల ప్రభాకర్, న్యాలపట్ల శంకర్ గౌడ్, మర్రి వెంకటమల్లు యాదవ్, లయన్స్ క్లబ్ సభ్యులు బొడ్డు సునీల్, బొడ్డు బాలయ్య,తెల్ల భాస్కర్,బూర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.







# సకాలంలో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేసిన ఏఐవైఎఫ్ జిల్లా సెక్రెటరీ ముదాం ప్రవీణ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 22 (జనంసాక్షి)**




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో సయ్యద్ అబ్దుల్ రక్తహీనతతో బాధపడుతుండడంతో వారికి కావలసిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో ఆలిండియా యూత్ ఫెడరేషన్,సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ ముదాం ప్రవీణ్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ అబ్దుల్ కి శరీరంలో రక్తం మూడు శాతానికి పడిపోవడంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు, రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాత ముదాం ప్రవీణ్ కు అభినందనలు తెలియజేశారు.

# ఇటీవల మృతి చెందిన కుటుంబానికి పరామర్శించిన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్

**వీణవంక మార్చ్ 22 (జనంసాక్షి)**



వీణవంక మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర మాజీ ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్ తల్లి పిట్టల వీరమ్మ ఇటీవల మృతి చెందగా మృతి చెందిన సమాచారం తెలుసుకొని మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్,కరీంనగర్ జిల్లా సహకార బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు పింగళి రమేష్ ఆదివారం వీణవంక మండల కేంద్రంలోని పిట్టల రవీందర్ ఇంటికి చేరుకొని స్వర్గీయ వీరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి చేశారు. వారి వెంట నాయకులు కరీంనగర్ కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, రాయిశెట్టి శ్రీనివాస్, చొప్పరి సారయ్య,పింగిల్ కోమల్ రెడ్డి,పింగిలి శ్రీనివాస్,జవాజి చిరంజీవి, జోడు కుమారస్వామి,వార్డ్ మెంబర్లు తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూక్యా సంజీవ్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**ముస్తాబాద్ మార్చి 22 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం మొర్రాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్ గారి మనవడు గత 4 రోజుల క్రితం ప్రమాదవశత్తు మరణించడం జరిగింది. భూక్య సంజీవ్ నాయక్ గారిని కుటుంబ సభ్యులను పరామర్శించిన ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపేల్లి సురేందర్ రావు, మొర్రాపూర్ బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు భూక్య మధు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పరిధిపేట వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న కమాన్‌పూర్‌లో మెగా వైద్య శిబిరం

**మంథని, (జనంసాక్షి) :** ప్రజాపాలన?ప్రగతి ప్రణాళిక రెండవ విడతలో భాగంగా కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మార్చి 25, బుధవారం




"మెగా వైద్య శిబిరం" నిర్వహించనున్నట్లు కమాన్‌పూర్ మండల వైద్యాధికారి సల్మా బేగం తెలిపారు. ఈ శిబిరంలో వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులు పాల్గొని ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ (స్త్రీ రోగ నిపుణులు), జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిక్ (ఎముకల వైద్యుడు), నేత్ర వైద్యుడు, శిశు వైద్యుడు, దంత వైద్యులు అందుబాటులో ఉండి కమాన్‌పూర్ మండలం మరియు పరిసర గ్రామాల ప్రజలకు సమగ్ర వైద్య పరీక్షలు, చికిత్సలు అందించనున్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని సమైక్య సంఘాల మహిళలు, వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తు న్నారు. ఈ వైద్య శిబిరం విజయవంతం కావాలంటే ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేసి తమ గ్రామాల ప్రజలను శిబిరానికి తీసుకురావాలని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# ఒల్లేపు దేవయ్య జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం




**ముస్తాబాద్ మార్చి 22 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మండల వడ్డెర సంఘం అధ్యక్షులు ఓ ల్లపు చందు అన్న ఓల్లపు దేవయ్య జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. చలివేంద్రం ప్రారంభించిన సెస్ డైరెక్టర్ బిఆర్ఎస్ భూంపెల్లి సురేందర్ రావు , మండల అధ్యక్షులు ఏళ్ల బాలరెడ్డి పట్టణ ఏదండి నరసింహారెడ్డి చెవుల మల్లేశం డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్ కరీంనగర్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు సర్వర్ పాష మాజీ సర్పంచ్ గాండ్ల సుమతి సంతోష్ రావు. పాల్గొని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీరు అందించాలని ఉద్దేశంతో జై చంద్రబాబు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు



**గన్నేరువరం, మార్చి 22 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రంలో ఆదివారం మాదిగ కుల బంధువులు పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. పంబాల కళాకారుల నృత్యాలు పలువురుని ఆకర్షించాయి. మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల మధ్య పూనకాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, 9వ వార్డు సభ్యులు వేదిరే విజేందర్,వేదిరే అజయ్ కుమార్,కవ్వంపల్లి మునేందర్,రామంచ సంపత్, కుల బంధువులు పాల్గొన్నారు.



# పోచమ్మ బోనాలు

**ముస్తాబాద్ మార్చి 21 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో కొండపూర్ సర్పంచ్ పెండ్యాల మైపాల్ రెడ్డి సంఘ మధ్యలో పోచమ్మ బోనాలు గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు తినేటి రమేష్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండింటికి మహిళలు దోరమెత్తుకొని పోచమ్మకు ప్రత్యేక పూజలు చేసి డబ్బు చప్పులతో ఆటపాటలతో గ్రామంలోని మార్మోగియం. ఈ కార్యక్రమంలో గుడి కందుల మహేందర్ రెడ్డి, మంద మల్లారెడ్డి, దొరికేల సాయి రెడ్డి, తాటి పెల్లి వెంకట్ రెడ్డి, బొమ్మిరెడ్డి కనిబెని అంజిరెడ్డి శంకర్ రెడ్డి రెడ్డి సంఘం నాయకులు , సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్, కరుణాకర్, మంద బాలరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బహుగుళ్ళ గుట్టపై శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**ముత్తారం మార్చి 22 (జనంసాక్షి)**
చైత్ర మాస పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ శివారులోని బహుగుళ్ళ దేవాలయాలలో ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది.శుభప్రదమైన ఆదివారం రోజున గ్రామానికి చెందిన గంప రాధిక–భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో భాగంగా గ్రామ భక్తులు అధిక సంఖ్యలో హాజరై సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. చైత్రమాసంలో సత్యనారాయణ వ్రతం ఆచరించడం వలన సర్వశుభాలు,అష్టైశ్వర్యాలు కలుగుతాయని కోరిన కోరికలు నెరవేరుతాయనే నేపథ్యంతో భక్తులు తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకున్నారు.భక్తులు తమ ఇళ్ల నుండి పూజా ద్రవ్యాలను తెచ్చుకొని,అత్యంత భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు.ఈ సామూహిక వ్రతంలో గ్రామ ఉపసర్పంచ్ దొంతుల రాకేష్ రాకేష్ దంపతులు తమ కుటుంబ సభ్యులతో సహా వేదికపై ఆసీనులై, పవిత్రమైన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణం దైవ నామస్మరణతో మార్మోగింది. పూజ అనంతరం భక్తులందరూ స్వామివారికి పండ్లు పాయసం నైవేద్యాలను సమర్పించారు.ఈ సందర్బంగా ఉపసర్పంచ్ రాకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలలోనే ప్రజల ఆకాంక్ష మేరకు బహుగుళ్ళ గుట్టకు రెండు కోట్ల రూపాయల నిధులతో దేవస్థానం అభివృద్ధి చెందిందని తెలిపారు. గ్రామంలోని ప్రజలు బహుగుళ్ళ గుట్ట వద్ద విఘ్నేశ్వర స్వామి,జోడు లింగాలు, వెంకటేశ్వర స్వామి, శివాలయం, హనుమాన్, నాగులమ్మ, కాళీకామత దేవస్థానముల మధ్యలో మొదటి సారిగా బహుగుళ్ళ గుట్టపై సత్య నారాయణ స్వామి వ్రతాన్ని చేసుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అంతే కాకుండా బహుగుళ్ళ గుట్టపై మొదలైన సత్యనారాయణ స్వామి వ్రతం మరెందరికో ఆదర్శంగా ఉండాలని ఇక్కడ పూజలు,వ్రతాలు చేయడం ద్వారా బహుగుళ్ళ దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుందని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గంప మౌనిక కుమార్,గంప దుర్గ కృష్ణ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నూతన బోరు ప్రారంభించిన మాజీ జడ్పిటిసి నాగినేని

**ముత్తారం మార్చి 22 (జనంసాక్షి)**
ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పతిధిలోని శత్రాజ్ పల్లె గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతన బోరు బావి పనులను స్థానిక సర్పంచ్ చొప్పరి సంపత్ ఆధ్వర్యంలో ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు ఆదివారం కొబ్బరికాయ కొట్టి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్య ఉందని రానున్నది వేసవికాలం కావున ప్రజలకు ఇబ్బంది కలగకుండా గ్రామంలో బోరు వేయడం జరిగిందని తెలిపారు.అంతే కాకుండా గ్రామంలోని సమస్యలను తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకొనివెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా నిధులు తీసుకునివచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా ముందుకు వెళ్తామని వారు తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య తీర్చడం కోసం నూతన బోరుబావి వెయ్యడం పట్ల గిరిజన కాలనీ వాసులు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడ శ్యామల బాపు, వార్డు సభ్యులు ముంజం అంజయ్య,మల్లయ్య,గట్టియ్య, శ్రీ కాంత్,శంకర్, అశోక్, రమేష్ తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాలేజ్ స్థలాన్ని పరిశీలించిన గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు సర్పంచ్



**రుద్రంగి మార్చి 22 (జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి కాలేజ్ కి కేటాయించిన 3 ఎకరాల స్థలం కబ్జాకు గురవుతుందని నిన్నటి రోజున అఖిల పక్షం నాయకులు ఆరోపణలు చేయగా ఈ రోజు స్థానిక సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్ మరియు పాలకవర్గ సభ్యులు స్పందించి కాలేజ్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...కాలేజ్ ప్రాంతంలో నిర్మిస్తున్నా ఇంటి పనులను నిలిపివేయాలని ఆదేశించారు.సోమవారం రోజున తహశీల్దార్ మరియు కాలేజ్ ప్రిన్సిపాల్ తో కాలేజ్ కి సంబందించిన స్థలాన్ని పరిశీలించి సర్వే చెపిచ్చి హద్దులు ఏర్పాటు చేస్తామని అన్నారు. కాలేజ్ కి సంబంధించిన 3 ఎకరాలు మరియు జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఎకరం భూమిని సర్వే చెపిస్తామని అన్నారు.అఖిల పక్ష నాయకుల దగ్గర ఏవైనా ఆధారాలు ఉంటే గ్రామ పంచాయతీ పాలకవర్గనికి తెలిపినట్లయితే చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎటువంటి ఆధారాలు లేకుండా గ్రామ పంచాయతీ పాలవర్గాన్ని మరియు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను కబ్జాలను తమ ప్రభుత్వం పై పాలకవర్గంపై రుద్దాలని కొందరు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఇంటి నిర్మాణం కాలేజ్ స్థలంలో చేసినట్టు సర్వేలో తెలితే చర్యలు తీసుకుంటా మని అన్నారు.రెండున్నర సంవత్సరాలుగా రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకొని అభివృద్ధి కి సహకరించాలని కోరారు...అక్రమంగా ఇల్లు కడుతున్నారన్నా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇంటి యజమాని తన దగ్గర ఉన్న పట్టాపాస్ బుక్ మరియు తోక పట్ట బుక్ చూపిస్తూ తను కబ్జా చేయలేదని ఆ స్థలం తనదేనని 428/146/ఏ సర్వే నంబర్ లో 20 గుంటల స్థలం తన పేరుపై ఉందని గ్రామ సర్పంచ్ కు వివరించగా సర్వే పూర్తి అయ్యే వరకు ఇంటి నిర్మాణ పనులను ఆపాలని సర్పంచ్ యజమానికి తెలిపారు.

## పోచమ్మ బోనాలు



**ముస్తాబాద్ మార్చి 22 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో రెడ్డి సంఘ మధ్యలో పోచమ్మ బోనాలు గ్రామ సర్పంచ్ పెండ్యాల మైపాల్ రెడ్డి గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు తినేటి రమేష్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండింటికి మహిళలు దోరమెత్తుకొని పోచమ్మకు ప్రత్యేక పూజలు చేసి డబ్బు చప్పులతో ఆటపాటలతో గ్రామంలోని మార్మోగియం. ఈ కార్యక్రమంలో గుడి కందుల మహేందర్ రెడ్డి, మంద మల్లారెడ్డి, దొరికేల సాయి రెడ్డి, తాటి పెల్లి వెంకట్ రెడ్డి, బొమ్మిరెడ్డి కనిబెని అంజిరెడ్డి శంకర్ రెడ్డి రెడ్డి సంఘం నాయకులు , సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్, కరుణాకర్, మంద బాల్రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముంబాయి లో ఉగాది సంబరాలు



**ముస్తాబాద్ మార్చి 22( జనంసాక్షి)**
ముంబాయి మహానగరం లో 98 సంవత్సరాల క్రితం స్థాపించబడి అక్కడి తెలుగు ప్రజలకు మాతృసంస్థ గా వెలుగొందుతున్న సంస్థ ది ముంబాయి ఆంధ్రమహాసభ జింఖానా. తెలుగు సాహిత్యాన్ని తెలుగు సాంప్రదాయాన్ని తెలుగు కళలను పరిరక్షించడమే పరమావదిగా 98 సంవత్సరాల క్రితం కొందరు ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొందరి చొరవతో స్థాపించబడి నాటి నుండి నేటి వరకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన ప్రతి పండగను ఘనంగా నిర్వహిస్తూ ముంబాయి లో తెలుగువారి ప్రధాన సంస్థ గా వెలుగొందుతుంది. ఆంధ్ర , తెలంగాణ ప్రాంతాల కు చెందిన ఎందరో ప్రముఖ కవులు కళాకారులు సినీ ఆర్టిస్టులు ఎందరో ప్రముఖ అతిదులు గా ఇక్కడికి వచ్చి ఇక్కడి తెలుగు ప్రజలకు ఉత్సాహాన్ని పంచుతారు. ఆంధ్ర తెలంగాణ అనే బేదాబిప్రాయాలు లేకుండా దాదాపు 3 నుండి 4 వేల వరకు లైఫ్ మెంబర్లు ఉంటారు. ప్రతీ రెండు సంవత్సరాల కు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి ప్రస్తుతం తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే ఎక్కువ సంఖ్యలో ట్రస్ట్ బోర్డ్ కు మరియు వర్కింగ్ కమిటీ మెంబర్లుగా ఉన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం ఆంధ్రమహాసభ ప్రెసిడెంట్ మాదిరెడ్డి కొండారెడ్డి ఉపాధ్యక్షులు బొమ్మకంటి కైలాస్ ఆద్వర్యంలో ఈ సంవత్సరం ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి దితులు గా ప్రముఖ కవి రచయిత విమర్శకులు నవలాకారులు ప్రొపెసర్ రామా చంద్రమౌళి గారు ఆత్మీయ అతిదిగా బెంగులూరు కి చెందిన ప్రముఖ రచయిత్రి అనువాదకురాలు ప్రొపెసర్ దుర్గా శశికిరణ్ విచ్చేసారు. ముందుగా ఆంధ్రమహాసభ ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర టెంపుల్ పూజారి మోహన్ పంతులు గారిచేత పంచాంగ శ్రవణం వినిపించిగా ఆతర్వాత ఉగాది పచ్చడి వితరణ చేసారు. ఈ సంవత్సరం ప్రముఖ సీనియర్ కవి రచయిత ముంబాయి సి.నా.రె అని పిలుచుకునే యెల్ది సుదర్శన్ గారికి జీవన సాఫల్య పురస్కారం అందజేసారు.ఈ సందర్భంగా ముఖ్య అతిది సభను ఉద్దేశించి రామా చంద్రమౌళి మాట్లాడుతూ ముంబాయి ప్రజలు బయట గెలిచి ఆ తర్వాత ఇంట గెలిచారు ఎందుకంటే ఇంత పెద్ద నగరంలో ఇంత పెద్ద సంస్థను నడిపిస్తూ మన తెలుగు సంస్కృతి ని కాపాడటంలో మీరు సపలం అయ్యారు అని అభినందించారు. గత 15 సంవత్సరాల లో నేను 3 వ సారి ఇక్కడికి రావడం జరిగింది నా మొదటి జీవన సాపల్యం అవార్డ్ ను కూడా ముంబాయి ఆంధ్రమహాసభ ద్వారానే అందుకున్నాను అని తన గతాన్ని నెమరువేసుకున్నారు. తర్వాత స్థానిక కవులతో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు కవులలో ముఖ్యంగా సంగెవేణి రవీంద్ర , నాగెల్ల దేవానంద్ , గుండారి శ్రీనివాస్, గాలిమురళీ, తాటి నరహరి , నడిమిట్ల ఎల్లప్ప , గండూరి లక్ష్మీనారాయణ లతో పాటు ఇంకా 20 మంది కవులు పాల్గొనగా అందరికీ ఆత్మీయ సన్మానం మెమొంటోలు నగదు పారితోషికం అందించారు. ఈ కార్యక్రమానికి రాధిక ముంగిపూడి గారు వాఖ్యాత గా వ్యవహరించారు. కాగా ఈ కార్యక్రమానికి ఆంధ్రమహాసభ ట్రస్టీ చైర్మెన్ మంతెన రమేష్ , కార్యదర్శి గాలి మురళీ , మహిళ శాఖ అద్యక్షురాలు మేఘమాల వర్కింగ్ కమిటీ ఉపాధ్యక్షులు తాళ్ళ నరేష్ , గాజెంగి వెంకటేశ్వర్ కార్యవర్గ సభ్యులు మచ్చ సుజాత , పిచుక రత్నమాల , క్యాతం సువర్ణ , చిలుక వినాయక్ , గుజ్జేటి కృపేందర్ , అల్లె శ్రీనివాస్, కటుకం గణేష్ తదితరులు హాజరయ్యారు.

# ఉగాది పురస్కారాన్ని అందుకున్న బత్తుల తేజస్వి -రాజు

**మంథని, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల సిద్దిపల్లి గ్రామానికి చెందిన బత్తుల తేజస్వి –రాజు దంపతులకు పద్మశాలి ఉగాది పురస్కారం అందుకున్నారు. 21 ,22 వ జరిగిన పద్మశాలి వ్యాపార టెక్స్టైల్ లైఫ్ స్టైల్ ఎక్స్పో. వందే భారత్ ఆధ్వర్యంలో, హైదరాబాద్ పద్మశాలి చేనేత రాష్ట్ర ఐక్యవేదిక, పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా వారు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా చేనేత పద్మశాలి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు వాళ్ళకటి రాజకుమార్, ఏసిపి చిలుకూరు వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్లు ఇప్పలపల్లి రమేశ్, మార్తా రమేష్, బత్తుల రాజు తో పాటు అధిక సంఖ్యలో పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

